## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 133

# ఎత్తబడుట

## (The Rapture)

"ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును, క్రీస్తునందుండి మృతులైనవారు మొదటలేతురు ఆమీదట సజీవులమై నిలచియుండే మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము. కాబట్టి ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి" (1వ థెస్సలో 4 : 13-18).

దీనిని గూర్చి ప్రవక్త ఏమన్నాడో మనము విందాము :

సంఘమునకు (వధువునకు), ఎత్తబడుట ఆమెకు ఒక ప్రత్యక్షతైయున్నది. అది ఆమెకు బయలుపర్చబడినది, అదే ప్రత్యక్షత, నిజమైన క్రీస్తువధువు ఎత్తబడుట అను ప్రత్యక్షత కొరకు ఆమె కనిపెట్టుచున్నది. ఇప్పుడు అది ఒక ప్రత్యక్షతైయున్నది. ఏలయనగా ప్రత్యక్షత విశ్వాసమైయున్నది (హెబ్రీ 11 : 1) విశ్వాసము అనునది లేకుండా నీవు ప్రత్యక్షతను కలిగియుండలేవు. విశ్వాసమనగా ప్రత్యక్షత కారణము అది నీకు బయలు పరచబడినది. అబ్రహాముకు బయలుపరచబడినట్లుగానే, ఆయనకు బయలు పర్చబడిన దానికి భిన్నమైన ప్రతిదానిని, అనగా అతడు లేనివాటిని వున్నట్లుగానే పిలిచెను. (రోమా 4: 13-21). అదే విశ్వాసమైయున్నది, దేవుని ప్రత్యక్షతయైయున్నది. సంఘము ప్రత్యక్షతపై నిర్మించబడియున్నది, పూర్తి శరీరమంతయూ (మత్తయి 16: 13-19, 1 : 11-12).

క్రొత్తజన్మ క్రీస్తైయున్నాడు, అది ఒక ప్రత్యక్షతైయున్నది. ఈగొప్ప మర్మమును దేవుడు నీకు బయలుపరచియున్నాడు, అదే క్రొత్త జన్మయైయున్నది. ఇప్పుడు, ఆగుంపుఅంతయూ ఒక్కటిగా ప్రోగుచేయబడినపుడు, నీవు ఏమిచేయుచున్నావు, అక్కడ ప్రత్యక్షతపరిపూర్ణమైన పొందికగా వున్నది. మరియు దేవుడు దానిని తన వాక్యము ద్వారా, అదే క్రియలద్వారా వ్యక్తపర్చుచూ, ఆయన చేసిన అవే కార్యములద్వారా, వాక్యమును ప్రత్యక్షపర్చున్నాడు? ఓ సంఘము దాని స్థానమును కేవలము గుర్తించినట్లైయితే, ఒక దినమున అప్పుడు, అది ఏమైయున్నదో అది ఎరిగినపుడు ఎత్తబడుటకు వెళ్ళును.

కాలము సమీపమైయున్నది. ఏమాత్రము ఆలశ్యము చేయవద్దు. చూశారా, కాలమంతటితో ఎత్తబడుట ఇంకా ప్రారంభము కాలేదని నీవు తెలుసుకొనగలవు? మొదట

విషయము నీవు గుర్తెరగాలి, అది గతించిపోయినదని, ఒకరు ఇక్కడ మరొకరు అక్కడ అదృశ్యమైపోవుట, మొదటి విషయము నీకు తెలుసా, అది వెళ్ళిపోయినది, మరియు తీర్పు లోకమును తాకును,

నీవంటావు. "మంచిది, నేను దీనిని తలంచాను"... "ఇప్పుడు ఆదిచాలా ఆలశ్యమైపోయినది" మీకు గుర్తున్నదా, వారు ఓడలోనికి వెళ్ళు దినము వరకు వారు దానిని ఎరుగకుండిరి, మరియు అప్పుడది చాలా ఆలశ్యమైపోయినది (మత్తయి 24 : 37-42). బుద్ధిగల కన్యకలు వెళ్ళిపోయియున్నారని తిరిగివచ్చి కనుగొనువరకు, బుద్ధిలేని కన్యకలు దానిని ఎరుగక యుండిరి. అప్పుడు ఆమె శ్రమకాలము కొరకు విడిచిపెట్టబడియున్నది. (మత్తయి 25:1-13), మంచిది, దేవుని కార్యములు అలాగే వుంటాయి. నీవు ఆయనను నమ్మిన తరువాత, ఆయన ఎన్నో కార్యములు అలాగే వుంటాయి. నీవు ఆయనను నమ్మిన తరువాత ఆయన ఎన్నో కార్యములు చేయుట నీవు గమనించావు, చివరకు అది నీకు ఒక క్రమమైన వాడుకగావున్నది. మరియు ప్రభువు రాకడకు మునుపు, నేననుకొంటాను, సంఘము సరిగ్గా అదే పరిస్థితిలో వుంటుంది. కాబట్టి ఎత్తబడుట కూడా అదేవిధముగా తిన్నగా ముందుకు వెళ్ళిపోతుంది. అది కేవలము ఒక క్రమమైన వాడుకలో లేఖనములను అనుసరించుట, మరియు దేవుని ప్రణాళికయైయున్నది.

మనము ఎత్తబడు కృపను పొందవలసియున్నది. సంఘముకొనిపోబడును. ఇదిగో ఆమర్మమైన ఉరుములను అందుకొనుటకు మనము సిద్ధముగా ఉండవలసియున్నది. ప్రభువా దానిని దయచేయుము. ప్రభువా, నీవాక్యముల ద్వారా మమ్ములను పరిశోధించుము. మనము దానిలోనికి చూద్దాం. ఒకవేళ మనము తప్పిపోయినా మేమో చూద్దాం.....

ఎత్తబడు కృపకొరకైన ఒక సంఘమును గూర్చి నీవు మాట్లాడినప్పుడు, మనము మన ఆచారములను చించివేసినపుడు, మనముఆ విషయములన్నింటిని మర్చిపోయినపుడు, మనము తిన్నగా దేవుని వాక్యము ఆధారము మీదికి వచ్చినపుడు, అది నెరవేరుతుంది.

ప్రకటనలోని ఏడు ఉరుములు... (ప్రకటన 10 : 1-4), ఆగొప్ప మార్పుచెందు విశ్వాసము కొరకు ఎలా సిద్ధపడవలెనో ఆయన తన వధువుకు చూపునుగాక.

ఇప్పుడు ఆగురుతును మనము కనుగొందాము. ఉరుము అనగా అర్ధమేమిటో మనము కనుగొన్నాము. అది పరిపూర్ణముగా మనకు అది తెలుసు. చూశారా? ఉరుము అనగా ముద్ర విప్పబడినపుడు దేవుని స్వరమైయున్నది.

అది సమయమేనా? మర్మమంతయూ సమాప్తమైయున్నదా? ధ్వనించుట అంతా అయిపోయినదా? ఆయన ఒక్కటిగా పోగుచేసిన ఆచిన్న గుంపు, ఎత్తబడు విశ్వాసమును అందుకొని, ఆయన వచ్చినపుడు ఆయనతో ఎత్తబడుటలో వెళ్ళిపోవుటకు, ఆఏడు ఉరుములు వాటివాటి శబ్దములు పలుకుటకు సమయమైమున్నది, ఏలయనగా

దేవదూతలు వచ్చునంత త్వరగా మనము మార్పుచెందము., ఒక్క క్షణములో, ఒకరెప్పపాటులో నిద్రించినవారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు మేఘములమీద కొనిపోబడుదుము (1 కొరింథి 15: 51-54).

నా ప్రార్ధన ఏమనగా, దేవా ఇది అలాగున్నట్లయితే, ప్రభువా నాకు తెలియదు, నేను సంఘమునకు కేవలము చెప్పుచున్నాను. ప్రభువా, అది అలాగున్నట్లయితే, మా హృదయములను సిద్ధపర్చుము. చరిత్రకాలమంతటిలో ఆగొప్ప ఘడియ, ప్రవక్తలందరూ జ్ఞానులందరూ ఎదురుచూచిన ఆఘడియకొరకు, ప్రభువా, మమ్ములను సిద్ధపర్చుము.

పెంతికోస్తు యుగము యొక్క ముగింపులో, దేవుని వాక్యప్రకారము మనము ఒకదానిని పొందవలసియున్నది. ఈరాత్రి మీకు దానిని చూపుటకు దేవుడు నాకు సహాయము చేయునట్లుగా, మనము ఒక వర్తమానికుని పొందవలసియున్నది, ఆవర్తమానికుడు విడిచిపెట్టబడిన చివరలన్నింటినీ తీసుకొని, సంఘము ఎత్తబడుటకుగాను, దేవుని సంపూర్ణమైన రహస్యమును బయలుపరుచును (మలాకి 4: 5-6, ప్రకటన 10:7).

ఇప్పుడు కనీసము బైబిలులో వ్రాయబడిన ఏడు మర్మమైన ఉరుములు ముందుకు వచ్చుచున్నవి. అది నిజము. మరియు వధువును ఎత్తబడు విశ్వాసములోనికి తెచ్చుటకు, ఈచివరి దినములలో ఆఏడు ఉరుములు బయలుపర్చబడును. కారణము ఇప్పుడు మనము కలిగియున్నదానితో, దానిని మనము చేయలేము. మనము ఇంకా కొంచెము ముందుకు అడుగువేయవలసినది ఏదో అక్కడ వున్నది, కనీసము దైవిక స్వస్థతను పొందుటకు చాలిన విశ్వాసము మనకులేదు, ఒక్కక్షణములో మార్పుచెంది, ఈభూమిమీద నుండి తుడిచిపెట్టుకుపోయే తగినంత విశ్వాసము మనము కలిగియుండవలసియున్నది. కొద్దిసేపటిలో ప్రభువు చిత్తమైన యెడల, అది అక్కడ వ్రాయబడియున్నదో లేదు మనము కనుగొంటాము.

తండ్రీ, ఎన్నో విషయములు ఇక్కడే చెప్పవచ్చును. బహుశా సంఘము దానిని గ్రహించలేకపోవచ్చును. దానికొరకు నిజముగా బ్రతిమాలు ప్రార్ధనను వారికి దయచేయమని నేను ప్రార్ధించుచున్నాను. ప్రభువా, మేము అంతములో వున్నామని, అంతరిక్షములో ఎగిరే వ్యోమగాముల యుగములో వున్నామని వారు చూచుదురుగాక. తండ్రీ వారు ప్రస్తుతము కలిగియున్న దానినిబట్టి, వారిని నిందించుటలేదని గ్రహించునట్లు ప్రార్ధించుచున్నాను. అది కేవలము వారికి ఎక్కువ ఎత్తబడు కృపను ఇచ్చుటకు ప్రయత్నించుచున్నది. ఏలయనగా ఆఘడియవచ్చును, అప్పుడు మనము ఎత్తబడు శక్తిని కలిగియుండవలెను, శరీరమును స్వస్థతపర్చుట మాత్రమేకాదు, కాని ఒక్కక్షణములో ఒకరెప్పపాటులో దానిని మార్చవలెను. క్రీస్తు వారి దేహములలో ఎంతో యధార్ధముగా ఉండును., చివరకు ఆయన మరణము ద్వారా ఆయన కొన్నదానిని మార్చివేయును. గతరాత్రి నేను మాట్లాడిన ఆ గురుతును, వారు ఈదినమున తీసుకొని, వారిముందు దానిని పట్టుకొని, ఈ వ్యోమగామి లోనికి నడిచి పోవుదురు గాక. (తండ్రీ,

దయచేయుము). అక్కడ దర్శనములు, శక్తి మన గ్రహింపునకు అందని లోకములు వున్నవి. ఏదైనా ఆ ఏడుముద్రలలో దేవుని గొప్ప మర్మములన్నియు విప్పబడియున్నవి, మనుషులకు తెలియజేయబడియున్నవి. తండ్రీ వాటిని అనుగ్రహించుము.

మరియు మనము జీవించుచున్న ఈ చివరి దినములలో, మరొకసారి దేవుని ఆత్మబ్రద్దలగు సమయము కొరకు, ఎత్తబడు విశ్వాసము కొరకు మరొక పెద్ద అలవలె పరిశుద్ధాత్మ సంఘములోకి వచ్చుట కొరకు నేను ఎదురుచూస్తూన్నాను. అది రాకమునుపు దానినిమిత్తము ప్రతిదీ చక్కగా చేయబడుచున్నది. ఇప్పుడు వాక్యమే ప్రాధాన్యత వహించే కాలములో మనము ఉన్నామని నేను నమ్ముచున్నాను. కాబట్టి మానవ ఆచారములను, మన తలంపులను ప్రక్కనబెట్టి, తిరిగి వాక్యము నొద్దకు రావలసిన సమయమైయున్నది...

ఈకార్యములు ఇలా వుండుటకు ఆయన నిర్దేశించియున్నాడు, మరియు తప్పక ఆయన దానిని పంపును. మొదటిగా వచ్చేది, ఆయన పరలోకమునుండి వస్తున్నప్పుడు, ఆర్భాటము (1థెస్స 4:13–18) ఏమిటది? అది ప్రజలను సమకూర్చే ఒక వర్తమానమైయున్నది. మొదటిగా ఒక వర్తమానము వస్తుంది, జీవించుచున్న జీవాహారము – వధువును తెచ్చుచున్నది (యోహాను 6:51). ఇప్పుడు దివిటీను చక్కపరిచే సమయము, లేచి మీ దివిటీను చక్కపర్చుడి," (మత్తయి 25:1–13). అది ఏజాముయైయున్నది? ఏడవజాము, ఆరవజాము, ఏడవజాము, "ఇదిగో పెండ్లికుమారుడు వచ్చుచున్నాడు, లేచి దివిటీలను చక్కపరచండి". మరియు వారు చక్కపరిచారు, కొందరు వారి దివిటీలలో ఏమాత్రము నూనె లేదని కనుగొన్నారు. చూశారా? కాని ఇది దివిటీలను చక్కపరిచే సమయము. అది మలాకీ 4 మరియు లూకా 17 సమయము, నీవు వచ్చినపుడు... ఆప్రవచనములన్నియు ఈ దినము యొక్క లేఖనములకు సంపూర్ణముగా పొందికగా అతికిపోతాయి. అక్కడే అవి జీవించటము మనము చూడగలము.

మొదటి సంగతి ఒక ఆర్భాటము, తరువాత ఒకస్వరము, తరువాత ఒకబూర, ఆర్భాటము అనగా వర్తమానికుడు ప్రజలను సిద్ధపరచటం. రెండవది పునరుద్ధాన స్వరమైయున్నది. అదే స్వరము, బిగ్గరగా పలికిన స్వరము, యోహాను 11:38–44లో లాజరును సమాదినుండి లేపినది. వధువను ఒక్కటిగా సమకూర్చటం, తరువాత చనిపోయిన వారి పునరుద్ధానము, దానితో కొనిపోబడటం. ఇప్పుడు ఈమూడు విషయములు జరుగుట గమనించండి.

తరువాత ఏమిటి? ఒక బూర, ఆర్భాటము, స్వరము, బూర. ఇప్పుడు మూడవది. బూర, అది ఎల్లప్పుడు బూరల పండుగ, ప్రజలను పండుగకు పిలుచుచున్నది. అది వధువు యొక్క పెండ్లి విధి, అది మధ్యాకాశములో వధువుతో గొర్రెపిల్ల యొక్క వివాహోత్సవ విందు (మత్తయి 26:26–30).

మరొకసారి, చూశారా, మొదటగా వచ్చుచున్నది ఆయన వర్తమానము, వధువును

సమకూర్చుటకు పిలుచుచున్నది. తరువాత విషయము, నిద్రించుచున్న వధువు యొక్క పునరుద్ధానము, వారు మిగిలిన యుగములలో చనిపోయిన వారు (1కొరింధి 15:51-58). వారు ఏకముగా కొనిపొబడుట, అదే బూర, ఆకాశములో విందు. కారణము అదే జరుగబోవుచున్నది, స్నేహితులారా.

ఇప్పుడే ఇక్కడ మనం సిద్ధపడాలి. ఒకే విషయము, బయటకు వచ్చుచున్న సంఘము పండుట కొరకు తన్నుతాను సూర్యుని ముందు ఉంచుకొనవలసియున్నది. ఈగొప్పకలయిక తరువాత వచ్చును. పొట్టు కాల్చివేయబడును, కాని గోధుమలు కొట్టులో కూర్చబడతాయి. (మత్తయి 1:24-30, 36-43).

ఓ. నాకు గుర్తున్నది ఇదిగో ఆనదిలో నిలబడియుండగా, అది 1933 సం॥ జూన్ నెలలో ఆయన అన్నాడు. “బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తు యొక్క మొదటిరాకను సూచించుటకు ఏరీతిగా పంపబడ్డాడో, అలాగనే క్రీస్తుయొక్క రెండవరాకను సూచించుటకు నేను నిన్ను ఒక వర్తమానముతో ప్రపంచమునకు పంపియున్నాను”. ప్రపంచమంతయు ఆవర్తమానము వెళ్ళియున్నది. 15 సంవత్సరములుగా ఇంచుమించు ప్రతి పర్వతముమీద ఉజ్జీవ జ్వాలలు నిర్మించబడియున్నవి.... దేశమంతటా దైవికస్వస్థతలు, దేవుని శక్తి మరియు పునరద్ధరణ.. మరియు ఇప్పుడు, ఇదిగో ఆమె ముమ్మరమును తాకుటకు, సంఘమును, మహిమలోనికి ఎత్తుకొనిపోయే ఆవిశ్వాసమును తెచ్చుటకు ఆమె స్థిరపడియున్నది (అది సత్యము), ఆమె వర్తమానములలో ఉంచబడియున్నది, మనము నిజముగా అంత్యకాలములో వున్నాము. మనము వాటిన్నిటి గూర్చి మాట్లాడాము, కాని ఇప్పుడు అది మనమీదికి కదిలియున్నది. వాటిని వినండి. అవునండి. ఇక్కడ ఒకటివున్నది. అది నిజము.

సంఘము ఎత్తబడుటకు మునుపు, ఎత్తబడు విశ్వాసమును, ఆమె కలిగియుండవలెనని, నేను నిజముగా నమ్ముదును. ఎత్తబడు విశ్వాసమును అలా ఉంచి కనీసము దైవిక స్వస్థతను పొందుటకే మనకు చాలినంత విశ్వాసములేదు. ఈదేహమును నూతనపరిచి, మార్చివేసి, తీసుకొని వెళ్ళిపోయే విశ్వాసమును మనము కలిగియుండవలసియున్నది. ఈరాత్రి ఒక సంఘము దాని మార్గములో అక్కడవున్నదని నేను నమ్ముచున్నాను. అది సజీవ దేవుని యొక్క శక్తి, అనగా మనుషులు ఇచ్చుట అచ్చుట మాటను పలికెదరు, అది మెరుపువలె ప్రవేశించును. ఒక సంఘము బయటకు వచ్చుచున్నది, మనస్తత్వశాస్త్రము కాదు, ఏదో నటించే విశ్వాసముకాదు, కాని ఒక నిజమైన, యధార్ధమైన, స్వచ్ఛమైన పరిశుద్ధాత్మతో అభిషేకించబడిన, పిలువబడిన సంఘము వచ్చుచున్నది.

ఈ భూసంబంధమైన యాత్రలో మనకు కావలసిన సమస్తము, దైవికస్వస్థత, దేవునిశక్తి, ఇంకా కావలసినన్నియు, పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన ప్రతి వ్యక్తిలో ఇక్కడ వున్నవి. కారణము నీవు క్రీస్తులో నాటబడియున్నావు. హల్లెలూయ. పరిశుద్ధాత్మ

బాప్తీస్మము, అవునండి, ఈజీవన యాత్రలో నీకు కావలసిన సమస్తము, ఎత్తబడుటతో సహ అప్పుడు నీలోయున్నవి. దాని మీద కోపపడవద్దు. అది సత్యము. ఇప్పుడు ఎత్తబడుటతో సహ అప్పుడు నీలోయున్నవి. దాని మీద కోపడవద్దు. అది సత్యము, ఇప్పుడు ఎత్తబడుట మనలోనేయున్నది. దానిని సువార్తద్వారా నేను ఋజువుచేస్తాను. "ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చును, ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను". హల్లెలూయ. ఈదినమున పరలోకములో, ఆయన సముఖములో ఇప్పుడే మనము మహిమపర్చబడియున్నాము (రోమా 8:30).

మోషే వాక్యమును కలిగియుండెను. అతనికి కావలసినదంతా అదే, వాక్యము. ఈదినముననీకు కావలసినదంతా అదే. ఏదో సంఘమునుండి ఇవ్వబడిన యోగ్యతాపత్రములు కాదు, నీకు ఆధారముగా ఒక సంఘశాఖ నీకు అవసరములేదు. వాక్యముతో ఎత్తబడుటను తీసుకొనుటకు నీకు వాక్యము అవసరమైయున్నది. ఈ ఉదయమున నీవు స్వస్థతనొందుటకు. ఏదో దీర్ఘచరిత్ర కలిగిన ఒక స్కూలు నీకు అవసరములేదు. నీవు వాక్యమును అంగీకరించవలసియున్నది, అదే దానిని చేస్తుంది.

కాని సజీవమైన దేవుని సంఘము, ఆవధువు అదే రీతిగా ముందుకు తిన్నగా సాగిపోతుంది. మరియు వాక్యము ద్వారా ఆమె ఎత్తబడుటలోనికి వెళ్ళిపోవును (అది నిజము), వాక్యము మరియు వాక్యము కలసి ఏకీభవించును. మనము క్రీస్తులో భాగమైయున్నట్లైతే, ఆయన వాక్యముగా కలిసి ఏకీభవించును. మనము క్రీస్తులో భాగమైయున్నటైతే, ఆయన వాక్యముగా మనము యుండవలసియున్నది. కారణము ఆయన వాక్యమై యున్నాడు. అది నిజము. అవునండి.

మనము ఎరిగియున్నట్లుగా, ఆయన రాకడను గూర్చి ఎత్తబడుటను గూర్చి కొన్ని లక్షణములు క్రితము ఒకరు నన్ను అడిగియున్నారు. మనకు తెలుసు కాలము గతించువరకు మనము జీవించియున్నాము. ఎత్తబడు సమయము సమీపించియున్నది. మనము ఎత్తబడు విశ్వాసముకొరకు ఎదురుచూస్తున్నాము. అది (సంఘమును) పిలువబడినవారిని ఒక్కటిగా బయటకులాగి, మనము జీవించుచున్న ఈ దేహములను మార్చుటకు ఒక సహజాతీతమైన బలమును మనకు ఇచ్చును. నేలమీద నుండి చనిపోయినవానిని పైకి లేపి, అతనికి జీవమును తిరిగిచ్చి, అతనిని మన ముందు హాజరుపర్చగలగిన దేవుని మనము చూశాము. ఒక నీడవలె కాన్సర్తో తినివేయబడిన వ్యక్తిని తీసుకొని మరలా ఒకమంచి ఆరోగ్యమైన బలమైన వ్యక్తిగా అతనిని లేవనెత్తిన దేవుని మనము చూచినపుడు, అది ప్రజలకు తప్పక ఎత్తబడు విశ్వాసమును ఇవ్వవలసియున్నది. ఆకాశము నుండి మెరుపువలె వెలుగు ప్రకాశించినపుడు, మరియు బూర ఊదబడినప్పుడు, క్రీస్తు శరీరము అతిత్వరగా ఏకముగా కూర్చబడి, రెప్పపాటులో మార్పు చెంది, ఆకాశములోనికి వెళ్ళిపోవును.

కాని నీవు వాటిని తప్పక కలిగియుండకుండా, పాపమే వీటన్నిటిని నీనుండి

కత్తిరించి వేయుచున్నది. అది ఎల్లప్పుడూ పాపమే సంఘమును ఎత్తబడే స్థితినుండి అడ్డగించుచున్నది. అది పాపమే, అది కట్టడము కాదు, సంఘము కాదు, కాని అది సంఘములోవున్న పాపమే.

కాని నీవు వీటిని తప్పక కలిగియుండకుండా, పాపమే వీటన్నిటిని నీనుండి కత్తిరించి వేయుచున్నది. అది ఎల్లప్పుడూ పాపమే సంఘమును ఎత్తబడే స్థితినుండి అడ్డగించుచున్నది. అదిపాపమే, అది కట్టడము కాదు, సంఘముకాదు, కాని అది సంఘములోవున్న పాపమే.

అది మన మర్త్యశరీరములకు ఏమిచేస్తుంది? అది మన ఉద్దేశ్యములను త్రిప్పివేయును. మన తలంపులను మార్చివేయును. అది పైనున్న వాటి మీదకు మన మనస్సును మార్చును (కొలస్సీ 3:1-3), పొగత్రాగుట, త్రాగుట, పేకాట, ఇదివరకు నీవు చేసిన కార్యములు చనిపోయినవి. అవి నీక్రిందవున్నవి, మరియు నీవు బ్రతికించబడియున్నావు, ఈజీవమునిచ్చే శక్తి నీ దేహమును ఇదివరకే ఎత్తబడు స్థితిలోనికి తెచ్చియున్నది.

మనము సంతోషముగా ఉండవద్దా? కనీసము మనము చింతించుటకు ఏవిషయము, ఒక చిన్న విషయము కూడా లేదు. మనము క్రీస్తులో లంగరు వేయబడియున్నాము. పరలోక స్థలములలో కూర్చుండియున్నాము, ఇప్పుడే ఎత్తబడే కృపలో పట్టుబడియున్నాము. క్రీస్తుయేసులో పరలోకస్థలములలో ఆయన సన్నిధిలో కూర్చుండియున్నాము. (ఎఫెసీ 2:6) మరణము కూడా మనలను తాకజాలదు. లంగరు వేయబడియున్నాము. మనలను ఏదీ బాధించదు, కేవలము ఆయనలో భద్రపర్చబడియుండి, ఆయన రాకడ కొరకు ఎదురుచూస్తున్నాము. దీనికి మనము ఎంతో కృతజ్ఞులమైయుండాలి.

ఆకారణము చేతనే ఆవధువు బయటకు పిలువబడి, ఎన్నుకొనబడి, జీవగ్రంథములో ఉంచడబడినప్పుడు, నేను తప్పక నమ్ముచున్నాను, ఆకాశము నుండి ఒక శబ్దము దిగివచ్చి, వధువులోనికి ఒక పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇచ్చి, ఆమెను ఈభూమి మీద నుండి ఎత్తబడు కృపలోనికి తీసుకొని పోవును. దేవుడు దానిని వాగ్దానము చేశాడు.

Translated by: pastor. DANIEL KASTUPALLI,

KRISHNA DIS. ,ANDHRA PRADESH,

INDIA.

References:


1. రూపాంతర పరచుశక్తి (65-1031వీ) పేరా. 39-48, 51. 73-74, 77-78, 281-286, 290, 296-298, 316-317, 324.
2. రూపాంతర పరచు దేవుని శక్తి (65-0911), పేరా. 37-38, 49-51, 64,212-213, 227-245, 272. ప్రశ్నలు-జవాబులు (64-0830వీ)
3. ప్రశ్న. నెం-362. సి.ఐ.డి. పేజి. 1113.